Date: 10th August, 2026

BSE Limited, Phiroze Jeejeebhoy Towers, Dalal Street, Mumbai – 400 001	**National Stock Exchange of India Ltd.,** Exchange Plaza, C-1, Block G, Bandra Kurla Complex, Bandra (E), Mumbai – 400 051

Scrip Code: 540879 **Symbol: APOLLO** **ISIN: INE713T01028**

Dear Sir(s),

Subject: Newspaper Advertisement of extract of Standalone and Consolidated Unaudited Financial Results for the Quarter ended 30th June, 2026

Ref: Regulation 47 of Securities and Exchange Board of India (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015

Pursuant to Regulation 47 of the Securities and Exchange Board of India (Listing Obligations & Disclosure Requirements) Regulations, 2015 as amended, please find enclosed copies of extracts of Standalone and Consolidated Unaudited Financial Results for the Quarter ended 30th June, 2026, as per Regulation 33 of SEBI (LODR) Regulations, 2015 published in the Newspapers viz – Business Standard (English) and Nava Telangana (Telugu) dated 10th August, 2026

We request you to kindly take the above information on records.

Thanking You

Yours Faithfully
For Apollo Micro Systems Limited

BADDAM KARUNAKAR REDDY

Digitally signed by BADDAM KARUNAKAR REDDY
Date: 2026.08.10 13:32:50 +05'30'

BADDAM KARUNAKAR REDDY
MANAGING DIRECTOR
DIN: 00790139

Enclosure: As above

Continued from previous page

BOOK RUNNING LEAD MANAGER TO THE ISSUE	REGISTRAR TO THE ISSUE	COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER
Hem Securities	KFINTECH EXPERIENCE TRANSFORMATION	C3 LOGISTICS
HEM SECURITIES LIMITED **Address:** 904, A Wing, Naman Midtown, Senapati Bapat Marg, Elphinstone Road, Lower Parel, Mumbai-400013, Maharashtra, India **Tel. No.:** +91- 22- 49060000; **Email:** ib@hemsecurities.com **Investor Grievance Email:** redressal@hemsecurities.com **Website:** www.hemsecurities.com **Contact Person:** Neelkanth Agarwal **SEBI Regn. No.** INM000010981	**KFin Technologies Limited** **Reg. Office:** 301, The Centrium, 3rd Floor, 57, Lal Bahadur Shastri Road, Nav Pada, Kurla (West), Mumbai – 400070, Maharashtra. **Corp. Office:** Selenium Tower-B, Plot 31 & 32, Gachibowli, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad – 500 032, Telangana **Tel. No.:** +91 40-6716 2222 **Email:** credentconnect.ipo@kfintech.com **Investor Grievance Email:** einward.ris@kfintech.com **Website:** www.kfintech.com ; **Contact Person:** Mr. M. Murali Krishna **SEBI Regn. No.:** INR000000221	**Arpita Abhilasha** Company Secretary & Compliance Officer **Credent Connect N Care Limited** **Registered Office:** B-3, Second Floor, Nimri Commercial Complex, Ashok Vihar, Phase-4, New Delhi – 110 052, Delhi, India **Email:** cs@c3logistics.co.in ; **Telephone:** +91-9971777199 **Website:** https://c3logistics.co.in/ Investors may contact the Company Secretary and Compliance Officer or the Registrar to the Issue in case of any pre-Issue or post-Issue related grievances including non-receipt of letters of allotment, non-credit of allotted equity shares in the respective beneficiary account, non-receipt of refund orders or non- receipt of funds by electronic mode, etc. For all Issue related queries and for redressal of complaints investors may also write to the BRLM.

AVAILABILITY OF RED HERRING PROSPECTUS: Investors are advised to refer to the RHP and the Risk Factors contained therein before applying in the Issue. Full copy of the RHP is available on the website of SEBI at https://www.sebi.gov.in/, website of the Company at https://c3logistics.co.in/, the website of the BRLM to the Issue at https://www.hemsecurities.com/, the website of NSE at https://www.nseindia.com/companies-listing/corporate-filings-offer-documents respectively.
AVAILABILITY OF THE ABRIDGED PROSPECTUS: A copy of the abridged prospectus shall be available on the website of the Company, BRLM and NSE at https://c3logistics.co.in/, https://www.hemsecurities.com/ and https://www.nseindia.com/companies-listing/corporate-filings-offer-documents, respectively.
SYNDICATE MEMBER: Hem Finlease Private Limited
AVAILABILITY OF BID-CUM-APPLICATION FORMS: Bid-Cum-Application forms can be obtained from the Registered Office of the Company: Credent Connect N Care Limited, Telephone: +91-9971777199; BRLM: Hem Securities Limited, Telephone: +91-22-4906 0000 and the Syndicate Members: Hem Finlease Private Limited, Telephone: +91-141-4051000 and at the selected locations of the Sub-Syndicate Members, Registered Brokers, RTAs and CDPs participating in the Issue. Bid-cum-application Forms will also be available on the websites of NSE and the designated branches of SCSBs, the list of which is available at websites of the stock exchanges and SEBI.
BANKER TO THE OFEFR/ ESCROW COLLECTION BANK/ REFUND BANK/ PUBLIC ISSUE ACCOUNT BANK/ SPONSOR BANK: Kotak Mahindra Bank Limited
UPI: UPI Bidders can also Bid through UPI Mechanism.
All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the Red Herring Prospectus.

On behalf of Board of Directors
Credent Connect N Care Limited
Sd/-
Arpita Abhilasha
Company Secretary and Compliance Officer

Place: Delhi
Date: August 08, 2026

Disclaimer- Credent Connect N Care Limited is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public Issue of its Equity Shares the RHP dated August 08, 2026 has been filed with the Registrar of Companies, Delhi and thereafter with SEBI and the Stock Exchanges. The RHP is available on the website of the SEBI at www.sebi.gov.in, website of NSE at https://www.nseindia.com/companies-listing/corporate-filings-Issue-documents and is available on the websites of the BRLM at www.hemsecurities.com. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to the same, please refer to the RHP including the section titled ***"Risk Factors"*** beginning on page 21 of the RHP.

The Equity Shares have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the **"Securities Act"**) or any state securities laws in the United States, and unless so registered, and may not be issued or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the Securities Act and in accordance with any applicable U.S. State Securities laws. The Equity Shares are being issued and sold outside the United States in 'offshore transactions' in reliance on Regulation "S" under the Securities Act and the applicable laws of each jurisdiction where such issues and sales are made. There will be no public Issuing in the United States.

SHAKUN

Apollo Micro Systems Limited

apollo microsystems

(CIN: L72200TG1997PLC026556)
Registered office: Plot No. 128/A, Road No. 12, BEL Road, IDA Mallapur, Hyderabad - 500076, Telangana.
Telephone: +91 40 27167000 - 99; **Fax:** +91 40 2715 0820; **E-mail:** cs@apollo-micro.com; **Website:** www.apollo-micro.com

EXTRACT OF CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30 JUNE 2026

All amounts in lakhs except otherwise stated

Particulars	Quarter ended			Year ended
	30.06.2026 (Unaudited)	31.03.2026 (Audited)	30.06.2025 (Unaudited)	31.03.2026 (Audited)
Total Revenue from Operations	25,129.30	29,325.62	13,358.31	90,432.38
Profit before exceptional items & tax	3,766.73	5,479.34	2,528.85	15,479.73
Net Profit for the period before tax	3,766.73	5,479.34	2,528.85	15,479.73
Net Profit for the period after tax	2,521.60	3,678.76	1,768.46	10,738.00
Total comprehensive income for the period	2,517.86	3,691.88	1,768.46	10,762.12
Paid up equity share capital	3,716.00	3,572.92	3,335.32	3,572.92
Other equity				1,27,249.12
Earnings per share (Face Value Rs.1/- each)				
(a) Basic	0.75	1.11	0.59	3.35
(a) Diluted	0.75	1.10	0.57	3.31

Key numbers of unaudited standalone results of the company asr as under:-

Particulars	Quarter ended			Year ended
	30.06.2026 (Unaudited)	31.03.2026 (Audited)	30.06.2025 (Unaudited)	31.03.2026 (Audited)
Total Revenue from Operations	15,589.44	20,522.18	13,358.31	76,485.32
Profit before exceptional items & tax	4,070.22	5,542.63	2,782.26	17,462.69
Profit before tax	4,070.22	5,542.63	2,782.26	17,462.69
Profit after tax	2,783.38	3,744.73	1,942.56	12,057.88
Total Comprehensive income	2,783.38	3,740.26	1,942.56	12,068.46
Paid up equity share capital	3,716.00	3,572.92	3,335.32	3,572.92
Other equity				1,28,660.42
Earnings per share (Face Value Rs.1/- each)				
(a) Basic	0.77	1.11	0.62	3.57
(a) Diluted	0.77	1.10	0.60	3.53

Notes:

1. The Unaudited financial results have been prepared in accordance with Indian Accounting Standards ('Ind AS') prescribed under section 133 of the Companies Act, 2013 read with relevant rules thereunder and in terms of Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended) and SEBI circular dated 5 th July, 2016.
2. The above is an extract of the detailed format of unaudited consolidated financial results for the quarter ended 30 June 2026 filed with the stock exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the unaudited financial results (standalone and consolidated) for the quarter ended 30 June 2026 is available on the Company's website i.e. **www.apollo-micro.com** under Investor Information section and on the stock exchange websites i.e. **www.bseindia.com** and **www.nseindia.com**. The same can be accessed by scanning the QR code provided below:

For and on behalf of the Board of Directors of
Apollo Micro Systems Limited
Sd/-
Karunakar Reddy Baddam
Managing Director
DIN: 00790139

Place: Hyderabad
Date : 8th August 2026

J.G.Chemicals Limited

JG CHEMICALS

Adventz Infinity@5, Unit No. 1511, Street No. 18, BN Block, Sector – V, Salt Lake City, Kolkata – 700 091, India,
Email: corporate@jgchem.com | Web: www.jgchem.com
CIN: L24100WB2001PLC093380

Extract of the Unaudited Consolidated Financial Results for the Quarter ended June 30, 2026

(₹ in Crores)

Particulars	Quarter ended 30-06-2026 (Unaudited)	Quarter ended 31-03-2026 (Audited)	Quarter ended 30-06-2025 (Unaudited)	Year ended 31-03-2026 (Audited)
Revenue from operations	315.65	286.17	218.01	972.93
Profit before exceptional item and tax	34.97	25.41	21.85	92.11
Profit before tax	34.97	25.41	21.85	92.11
Profit after tax	26.12	18.90	16.36	68.65
Total comprehensive income for the period	28.54	18.00	18.60	70.36
Paid up Equity Share Capital	39.19	39.19	39.19	39.19
Total reserves (including non-controlling interests)	-	-	-	501.87
Earnings per Equity Share (of ₹ 10 each) – Basic and Diluted (Not Annualised*)	*6.40	*4.61	*4.03	16.81

Notes :
1.Additional information on Unaudited Standalone Financial Results is as follows: (₹ in Crores)

Particulars	Quarter ended 30-06-2026 (Unaudited)	Quarter ended 31-03-2026 (Audited)	Quarter ended 30-06-2025 (Unaudited)	Year ended 31-03-2026 (Audited)
Revenue from operations	95.86	87.92	70.97	288.95
Profit before exceptional item and tax	11.37	9.57	8.47	28.71
Profit before tax	11.37	9.57	8.47	28.71
Profit after tax	8.50	7.19	6.37	21.45

2. The Unaudited Standalone and Consolidated Financial Results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 08th August, 2026.
3. The above is an extract of the detailed format of Financial Results filed with Stock Exchanges under Regulation 33 of SEBI (LODR) Regulations, 2015. The full format of the standalone and consolidated Financial Results for the quarter ended June 30, 2026, are available on the BSE Limited website (URL:www.bseindia.com), the National Stock Exchange of India Limited website (URL:www.nseindia.com) and on the Company's website (URL:www.jgchem.com).
4. These results have been prepared in accordance with the Indian Accounting Standards (referred to as "Ind AS") Financial Reporting prescribed under Section 133 of the Companies Act, 2013 read with Companies (Indian Accounting Standards) Rules as amended from time to time.

By order of the Board
For J.G.Chemicals Limited
Sd/-
Suresh Kumar Jhunjhunwala
Chairman And Whole Time Director

Date: 08.08.2026
Place: Kolkata

IFGL REFRACTORIES LIMITED

CIN: L51909OR2007PLC027954

Registered Office :
Sector 'B', Kalunga Industrial Estate,
P.O. Kalunga 770031, Dist: Sundergarh, Odisha
Tel: +91 661 2660195
E-mail: ifgl.works@ifgl.in

Head & Corporate Office :
McLeod House, 3, Netaji Subhas Road
Kolkata 700001, Tel : +91 33 40106100
E-mail : ifgl.ho@ifgl.in;
investorcomplaints@ifgl.in

Website : www.ifglgroup.com

STATEMENT OF UNAUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2026

Pursuant to Regulation 47 of the SEBI(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015

Unaudited Standalone and Consolidated Financial Results of the Company for the quarter ended June 30, 2026 were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on Saturday, August 08, 2026. The Statutory Auditors of the Company have carried out Limited Review of the said results.

Aforementioned Financial Results along with Limited Review Reports of the Statutory Auditors thereon are available on the Websites of BSE (www.bseindia.com), NSE (www.nseindia.com) and on the Company's Website (https://ifglgroup.com/wp-content/uploads/2026/08/Disclosure.pdf). Same can also be accessed by scanning the QR Code provided below:

For and on behalf of the Board of Directors
IFGL Refractories Limited
S K Bajoria
Chairman
DIN : 00084004

Kolkata
August 08, 2026

ei MONOCON hofmann CERAMIC SR

POWERING PROGRESS WITH TECHNOLOGY

MAWANA SUGARS LIMITED

CIN: L74100DL1961PLC003413
Registered Office : 5th Floor, Kirti Mahal, 19 Rajendra Place, New Delhi-110 125
Tel.: 91-11-25739103, **Fax:** 91-11-25743659, **Email :** corporate@mawanasugars.com, **Website :** www.mawanasugars.com

MAWANA SUGARS

Statement of Standalone and Consolidated unaudited financial results for the quarter ended June 30, 2026

(Rs. in crore except earning per share)

S. No.	Particulars	Standalone				Consolidated			
		Quarter Ended			Year Ended	Quarter Ended			Year Ended
		Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited	Unaudited	Audited
		June 30, 2026	March 31, 2026	June 30, 2025	March 31, 2026	June 30, 2026	March 31, 2026	June 30, 2025	March 31, 2026
1	Total Income	414.63	374.23	399.52	1,567.49	416.34	375.92	401.26	1,574.66
2	Profit/(loss) for the period/year (before tax and exceptional items)	(30.99)	74.83	(18.26)	54.64	(30.85)	74.66	(18.14)	55.31
3	Profit/(loss) for the period/year before tax (after exceptional items)	(30.99)	84.26	(18.26)	49.32	(30.85)	84.09	(18.14)	49.79
4	Profit/(loss) for the period/year after tax (after exceptional items)	(23.21)	62.98	(13.66)	36.72	(23.09)	62.83	(13.54)	37.09
5	Total comprehensive income/(loss) for the period/year {Comprising profit for the period/year and other comprehensive income/(loss) for the period/year (after tax)}	(23.21)	61.99	(13.66)	36.30	(23.09)	61.84	(13.54)	36.65
6	Equity Share Capital	39.12	39.12	39.12	39.12	39.12	39.12	39.12	39.12
7	Other Equity as per balance sheet				485.33				485.55
8	Earnings Per Share (of Rs.10/- each) a) Basic and diluted	(5.93)	16.10	(3.49)	9.39	(5.90)	16.06	(3.46)	9.48

Notes :

1. The auditors have conducted a limited review of the standalone and consolidated financial results for the quarter ended June 30, 2026. These unaudited financial results have been recommended by the Audit Committee at its meeting held on August 08, 2026 and approved by the Board of Directors at its meeting held on August 08, 2026.
2. The above is the extract of the detailed format of unaudited financial results for the quarter ended June 30, 2026, filed with the Stock Exchange under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015 as amended. The full format of unaudited financial results for the quarter ended June 30, 2026 are available on the stock exchange websites. (www.nseindia.com, www.bseindia.com) and on the Company's website.
3. The results have been prepared in accordance with the Indian Accounting Standards ("IndAS") as prescribed under Section 133 of the Companies Act, 2013 read with relevant rules issued thereunder.

For Mawana Sugars Limited
Sd/-
Rakesh Kumar Gangwar
(Managing Director)
DIN: 09485856

Place : Gurugram
Date : August 08, 2026

సొంత బిడ్డలపై లాఠీలు, తూటాలా?

చర్చలే పరిష్కార మార్గం
విద్యార్థుల ఆందోళనలపై జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్


రాంచీ : యువత, విద్యార్థులను సొంత బిడ్డలుగా భావిస్తామని, అలాంటి వాళ్ల వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ ఆందోళనలు చేపడితే వారిపై లాఠీలు, తూటాలు, పెల్లెట్ గన్నులు ఉపయోగిస్తున్నారని, ఇది దారుణమని పరోక్షంగా బీజేపీ పాలకుల తీరును జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఎండగట్టారు. తమ మార్గం అలాంటి హింసాపూరితం కానేకాదని స్పష్టం చేశారు. జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో (జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ) అక్రమాలు, అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు, యువత చేస్తున్న ఆందోళనలను ఆయన ప్రస్తావిస్తూ ఈ విషయంలో విద్యార్థులతో, యువతతో చర్చలు ద్వారానే పరిష్కారాలు కనుగొంటామని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనలను అణిచివేసేందుకు తమ ప్రభుత్వం ఎలాంటి హింసాత్మక చర్యలు చేపట్టబోదని స్పష్టం చేశారు. ఆదివారం నాడు జార్ఖండ్‌లో ఆదివాసీ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యా వ్యవస్థ, పరీక్షలు, అలాగే నియామక ప్రక్రియలను మరింత మెరుగుపర్చేందుకు, పటిష్టపర్చేందుకు విద్యార్థులు, యువత నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల సమస్య తన సమస్యేనని, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సమస్యల్ని లాఠీలు, బుల్లెట్లతో కాకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని హేమంత్ సోరెన్ అన్నారు. విద్యార్థుల ఆందోళనల్ని రాజకీయ కోణంలో చూడొద్దని, రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించొద్దని రాజకీయ పార్టీల్ని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు కొన్ని స్వార్థ ప్రయోజన శక్తులు ప్రయత్నిస్తున్నాయని హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. ప్రభుత్వం బలపడుతున్న జీర్ణించుకోలేని కొందరు అబద్ధాలు, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. 'లాఠీ- తుపాకులు కాదు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం' అని ఆయన పునరుద్ఘాటించారు. ఆయుధాలను దేశ సరిహద్దుల్లోనే శత్రువుల కోసం ఉపయోగించాలని, మన దేశంలో మన ప్రజలపై బలప్రయోగం చేయడం ద్వారా సమస్యలు ఎన్నటికీ పరిష్కారం కావని హితవు పలికారు.

విద్యార్థులతో ప్రభుత్వం చర్చలు

ఈ నేపథ్యంలో రాంచీలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వం, జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ అభ్యర్థుల ప్రతినిధుల మధ్య మరోసారి చర్చలు జరిగాయి. ఎనిమిది మంది ప్రతినిధులు మంత్రులు దీపికా పాండే సింగ్, సుదివ్య కుమార్, చామ్రా లిండా, సంజయ్ యాదవ్‌తో సమావేశమయ్యారు. విద్యార్థులతో చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని జార్ఖండ్ మంత్రి సుదివ్య కుమార్ వ్యాఖ్యానించారు. జేఎస్ఎస్సీ - సీజీఎల్ పరీక్షకు సంబంధించిన అవకతవకలపై రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. సిండికేటులపై వేగంగా చర్యలు తీసుకునేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయనున్నట్టు కూడా మంత్రి తెలిపారు. నియామక పరీక్షల్లో సంస్కరణలకు సంబంధించి సూచనల కోసం ఐఐటీ, ఐఐఎం, ఎక్స్ఎల్ఆర్ఐ వంటి ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన నిపుణులతో మరో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని కూడా వెల్లడించారు. ఇప్పటికే ఆందోళనలు విరమించాలని విద్యార్థులు నిర్ణయించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అయితే కేవలం హామీలతోనే సరిపెట్టకుండా, తమ డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి ప్రతినిధులు కోరారు. 'పోస్ట్ డిబేట్ చెక్' వంటి భవిష్యత్తు హామీలు సరిపోవు, స్పష్టమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. జేపీఎస్సీ పరీక్ష రద్దు డిమాండ్ నెరవేరిందని, అయితే సీబీఐ దర్యాప్తు జరపాలన్న తమ డిమాండ్‌పై స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. ఈ నెల 10న జార్ఖండ్ అసెంబ్లీ దిశగా మార్చ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. సీబీఐ దర్యాప్తు ప్రకటించే వరకు రాజీకి సిద్ధంగా లేమని తెలిపారు.

16వ రోజుకు చేరిన నిరసనలు

జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన నిరసనలు ఆదివారంతో 16 వ రోజుకు చేరాయి. విద్యార్థులు రాత్రింబవళ్లు ఆందోళనలు, నిరవధిక ధర్నా కొనసాగిస్తున్నారు. ఆరుగురు విద్యార్థులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. జూలై 2న జేపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు ప్రకటించిన తర్వాత ఈ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. నియామక ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు లేదా రిటైర్డ్ హైకోర్ట్ న్యాయ మూర్తులతో కమిటీ ఏర్పాటు చేయించి స్వతంత్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. జేపీఎస్సీ పరీక్షను రద్దు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సోమయ్య, లింగారెడ్డి


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హైదరాబాద్‌లోని టీపీటీఎఫ్ భవనంలో రెండు రోజుల పాటు జరిగాయి. 2026 - 27 సంవత్సరాలకుగాను డీటీఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రతినిధులు ఆదివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎం సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా టి లింగారెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వి రాజిరెడ్డి, టి శ్రీశైలం, చావబాబు, పి సృజన, పి దాసు, రాష్ట్ర కార్యదర్శులుగా ఎం సామ్యూల్, జె రామస్వామి, ఎ శ్రీనివాసరెడ్డి, బి శ్యామ్, ఆర్ లింగయ్య, అధ్యాపక జ్యోతి ప్రధాన సంపాదకులు ఎం గంగాధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి సదానందం, సభ్యులుగా బి జాన్ నాయక్, బివి ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు.

సీజేఐ ఆహ్వానంపై పునరాలోచించండి

నల్సార్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌కు విద్యార్థుల లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నల్సార్ యూనివర్సిటీకి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మిశ్రాను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం పట్ల పునరాలోచించాలని కోరుతూ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులకు 2026 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు లేఖ రాశారు. ఈమేరకు ఆదివారం ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. నల్సార్ లా యూనివర్సిటీకి సీజేను ముఖ్య అతిథిగా ఆహ్వానించడంపై విద్యార్థులు తమ లేఖలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

క్యూబా బయలుదేరిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం

కాస్ట్రో శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో..

న్యూఢిల్లీ : క్యూబా విప్లవ నేత ఫెడల్ కాస్ట్రో శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ఆదివారం క్యూబా బయలుదేరి వెళ్ళింది. హవానాలోని కన్వెన్షన్ ప్యాలస్‌లో ఈ నెల 10 నుంచి 13 వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ఏడాది పొడవునా జరిగిన క్యూబా కమాండర్ ఇన్ చీఫ్ ఫెడల్‌కాస్ట్రో శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంగా 'ఫెడల్ వారసత్వం, భవిష్యత్' అంశంపై అంతర్జాతీయ సదస్సు జరగనుంది. ఆ సదస్సులో పాల్గొనడంతో పాటూ ప్రతినిధి బృందం క్యూబాలోని కార్డియాక్ ఆస్పత్రిని, చిన్నారుల క్యాన్సర్ ఆస్పత్రిని కూడా సందర్శించనుంది. అణగారిన వర్గాల కోసం చేపట్టిన సామాజిక పథకమైన కార్మిక-రైతు సహకార సంఘాలను కూడా సీపీఐ(ఎం) బృందం పరిశీలించనుంది. అలాగే ఫెడల్ కాస్ట్రో సెంటర్, చెగువేరా సెంటర్, క్యూబా విప్లవంతో ముడిపడిన చారిత్రక ప్రదేశాలను కూడా ఈ బృందం సందర్శించనుంది. ఈ నెల 19న ఈ బృంది తిరిగి భారత్‌కు రానుంది.

క్యూబాకు బయలుదేరిన ఈ బృందం క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఇతర ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు అవసరమైన ఔషధాలను పెద్ద మొత్తంలో తీసుకెళుతోంది. క్యూబన్లకు సంఘీభావంగా సీపీఐ(ఎం), సీపీఐలు ఈ మందులను సేకరించాయి. అమెరికా సామ్రాజ్యవాద దురహంకార ప్రభుత్వం అక్రమంగా అమలు చేస్తున్న ఆంక్షలతో క్యూబా తీవ్ర మానవతావాద సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. క్యూబాకు, క్యూబా ప్రజలకు అంతర్జాతీయ సంఘీభావాన్ని పునరుద్ధరించడానికి, మరింత బలోపేతం చేయడానికి ఫెడల్ కాస్ట్రో శత జయంతి కూడా ముఖ్యమైన సందర్భంగా ఉంది.

సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంలో పొలిట్‌బ్యూరో సభ్యులు విజ్జూ కృష్ణన్, కేంద్ర కమిటీ సభ్యురాలు పి.కె.శ్రీమతి, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మీనాక్షి సుందరం, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ధర్మరాజ్ మహాపాత్ర, కేరళం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.చంద్రన్, వ్యవసాయ సబ్ కమిటీ సభ్యులు బి.వెంకట్, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఫ్రాక్షన్ మెంబర్ అనీల్ ఎస్ఎస్ ఉన్నారు. క్యూబా డిప్యూటీ రాయబారి రెగ్లా ఫ్రామెటా గోమెజ్ న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ ప్రతినిధి బృంద సభ్యులకు వీడ్కోలు పలికారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

షేర్‌మార్కెట్‌లో ఉద్యోగుల సొమ్ము ప్రతినెలా రూ.200 కోట్లు

ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు చేయాలంటూ ఎంపీ వేం నరేందర్‌రెడ్డికి టీఎస్‌సీపీఎస్‌ఈయూ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్)ను తక్షణమే పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ వేం నరేందర్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సుమారు రూ.20 వేల కోట్లు ఇప్పటికే షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా ఉన్నాయని వివరించారు. ప్రతి నెలా ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెందిన మరో రూ.200 కోట్లు షేర్ మార్కెట్ పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిన విధంగా, తెలంగాణలో కూడా తక్షణమే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఉద్యోగుల సమస్య న్యాయమైనదనీ, దీనిపై ఏఐసీసీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయన్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి రూ.18,745.16 కోట్లు

ఆ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి
బంజారా భవన్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సంక్షేమానికి ఈ ఏడాది ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.18,745.16 కోట్లు కేటాయించినట్టు ఆ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా గిరిజన ప్రాంతాల్లోనే విద్య, మౌలిక వసతులు, రహదారులు, తాగు, సాగు నీరు, విద్యుత్, భూమి అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాలకు వినియోగిస్తున్నామని చెప్పారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, మహిళా సాధికారతతో పాటు వారి భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గిరిజన బిడ్డలు దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో రాణించేలా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఆదివాసీ సమాజం, గిరిజన సంక్షేమం, విద్య, సంస్కృతి, హక్కుల పరిరక్షణ తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన తొమ్మిది మంది ప్రముఖులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆదివాసి వివిధ కళా సంస్కృతులకు సంబంధించిన ప్రదర్శనలు, ఆటపాటలు, నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ట్రైకార్ మాజీ చైర్మెన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ బీఎం. సంతోష్, టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ సీతాలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, కళాకారులు, ఉద్యోగులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోయగూడెం బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించండి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఏబీకేఎంఎస్, బీఎంఎస్ వినతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఏండ్ల తరబడి నిలిచిపోయిన కోయగూడెం ఓసీ3, జేవీఆర్‌ఓసీ3 బొగ్గు బ్లాకులను కూడా సింగరేణికి కేటాయించాలని ఏబీకేఎంఎస్, బీఎంఎస్ సంఘాలు కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని కోరాయి. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో ఆయా సంఘాల నాయకులు పి. మాధవనాయక్, పులి రాజారెడ్డి, అప్పాని శ్రీనివాస్, వడ్డేపల్లి కుమార్ స్వామి, యాదగిరి, సత్తయ్య, జీవీ కృష్ణారెడ్డి, సాయివేణి సతీష్, లీలా కృష్ణ, సుజేందర్, నరసింహ్మారావు వినతిపత్రం అందజేశారు. మణుగూరు పీకే ఓసీ3 డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండు బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికలోకం మీ వెంటే ఉంటుందని, మీతో కలిసి నడుస్తుందని ఈ సందర్భంగా కార్మిక నాయకులు భరోసా ఇచ్చారు.

మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన స్పీకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని మీరాలం మండిలోని మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదివారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య, సభ్యులు, వేద అర్చకులు స్థానిక నాయకులు స్పీకర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనీ, వర్షాలు బాగా కురిసి గతేడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పంటలు సమృద్ధిగా పండాలని ఆయన ఆకాంక్షించారు.